సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

బుధవారం 25, సెప్టెంబర్ 2024 పేజీలు - 8


# వేరు వేరుగా తహసిల్దార్ కార్యాలయాలు అవసరం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ పట్టణం, గ్రామీణ ప్రాంతాలకు వేరు వేరుగా తహసిల్దార్ కార్యాలయాల ఏర్పాటు అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇందుకుగాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని ఆదేశించారు. మంగళవారం మంత్రి నల్గొండ తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష 116 రూపాయలుల చొప్పున 117 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి ఇంకా 200 కల్యాణ లక్ష్మి చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వాటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నల్గొండ జనాభా 2 రెండు లక్షలు దాటడం, ప్రస్తుత తహసిల్దార్ కార్యాలయంపై పని ఒత్తిడి, కనగల్, తిప్పర్తి మండలాల నుండి నల్గొండ తహసిల్ పరిధిలో గ్రామాలు కలవడం, నల్గొండ జిల్లా కేంద్రం కావటం, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని నల్గొండ పట్టణం, గ్రామీణ ప్రాంతాలకు వేరు వేరుగా తహసిల్దార్ కార్యాలయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్గొండకు ప్రత్యేక తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆయన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రస్తుత తహసిల్దార్ కార్యాలయాన్ని 25 లక్షల రూపాయల ఎంఎల్ఏఎస్‌డిఎఫ్ నిధులతో పూర్తిస్థాయిలో ఆధునికరించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మీటింగ్ హాల్ మరమ్మతులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, టాయిలెట్స్‌తో పాటు, అన్ని గదులను ఆధునికరించడం, ఏసి సౌకర్యం, అవసరమైన సౌకర్యాలు అన్నింటిని కల్పించాలని, ఇందుకు అంచనాలను రూపొందించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం బాగుందని, రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా ధరణి దరఖాస్తుల పరిష్కారంలో ముందు ఉందని తెలిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాం నుండి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 27,000 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, జిల్లా కలెక్టర్ చొరవతో వాటిని పరిష్కరించి ఆ సంఖ్యను 4000 కు తీసుకురావడం జరిగిందని, ప్రతికించి నల్గొండ తహసిల్దార్ కార్యాలయానికి సంబంధించి 1400 దరఖాస్తులలో 1100 ఇదివరకే పరిష్కరించడం జరిగిందని, తక్కినవి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పని నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చూసుకోవాలని, ఎవరైనా పేదవారికి ఇబ్బంది కలిగించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. గతంలో ధరణిలో అనేక రకాల అక్రమాలు జరిగాయని, వీటిని దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం సాధ్యమైనంతవరకు సమస్యలు లేకుండా పరిష్కరించేందుకుగాను ధరణి స్థానంలో భూ మాతను తీసుకురావాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. దీనిద్వారా సమస్యలను

మిగతా 2లో

### నల్గొండ ప్రెస్‌క్లబ్ సభ్యత్వం కొరకు

# అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తుల స్వీకరణ



**నల్గొండ జిల్లా బ్యూరో**

మంగళవారం నల్గొండలోని స్థానిక టీఎన్జీవో భవన్లో నిర్వహించిన నల్గొండ ప్రెస్‌క్లబ్ నూతన సభ్యత్వ నమోదు చేసు కొనుటకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథి సీనియర్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, నల్గొండ జిల్లా టియూడబ్ల్యూజె ఐజేయూ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్య బ్యూరో చీఫ్ దోసపాటి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దోతి శ్రీనివాస్, అడ్‌హక్ కమిటీ కో-కన్వీనర్ మాధురి యాదగిరి ఆధ్వర్యంలో నల్గొండ టౌన్‌లో సల్లోజుదనే కుమార్ రిపోర్టర్ పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న పత్రికల సంపాదకులు, కెమెరామెన్లు ఫోటోగ్రాఫర్లు ఎడిషన్ ఇంచార్జీలు డెస్క్ జర్నలిస్టులతోపాటు నల్గొండ టౌన్‌లో పనిచేస్తున్నటువంటి వివిధ హోదాలో పనిచేస్తున్నటువంటి రిపోర్టర్స్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై నల్గొండ ప్రెస్‌క్లబ్ సభ్యత్వం నమోదు ఫారాలను ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో నల్గొండ ప్రెస్‌క్లబ్ అడక్ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లు, సభ్యులు, వివిధ పత్రికల జర్నలిస్టు పాల్గొనడం జరిగింది.

### ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు

# మెరుగైన విద్యతో పాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## - జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి






**నల్గొండ జిల్లా బ్యూరో**

రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, సంక్షేమ వసతి గృహాలు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో పూర్తి నాణ్యత ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి 6, 7వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న చదువు, భోజనం, అల్పాహారం, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారాన్ని తక్కువగా ఇస్తున్నారని, దోమల సమస్య ఉందని, దుప్పట్ల కొరత ఉందని, ప్రత్యేకించి నోట్ బుక్కులు ,యూనిఫారమ్ కావాలని విద్యార్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఎట్టి పరిస్థితులలో మెనూ పాటించాలని, మెనూ ప్రకారం కాకుండా తగ్గించి భోజనం పెట్టినట్లయితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు కోరిన వాటన్నింటిని వారం పది రోజుల్లో ఏర్పాటు చేస్తామని, బాగా కష్టపడి చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల వంటగదిని తనిఖీ చేయడమే కాకుండా, మంగళవారం విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. కాగా ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారమే అల్పాహారం, భోజనం వడ్డించాలని, ఎక్కడ తగ్గించడానికి వీల్లేదని ,వారం రోజుల్లో

మిగతా 2లో

# కొలనుపాకలో చెలరేగి పోతున్న ఇసుక మాఫియా

- పోలీసుల మామూళ్లతో ఇసుక దందా సాఫీగా సాగిస్తున్న వైనం
- అడుగంటిపోతున్న భూగర్భజలాలు
- పట్టించుకోకుండా చూస్తున్న అధికారులు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కొలనుపాక ఇసు క మాఫియా, అక్రమ తరలింపు ఇదేచ్ఛగా నడుస్తున్నది దాన్ని పట్టించుకునే నాధుడే లేదు. ఇసుకను రాత్రిపూట 9 గంటలు మొదలుకొని పొద్దున 6 గంటల వరకు ఇష్టానుసారం ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇసుకకు ఎలాంటి పర్మిషన్ లేవు, దాని మీద పనిచేసే డ్రైవర్లకు గాని, బులోరా డ్రైవర్ గాని, లైసెన్సులు ఎలాంటి లేవు, ఇసుకకు ఎలాంటి పర్మిషన్ లేకుండా, తన ఇష్టానుసారం ఇసుక తరలింపు చేస్తున్నారు. రేపటి పరిస్థితుల్లో ఈ ఇసుక వాగుల నుండి తొలగించినట్టయితే వర్షాలు లేనప్పుడు రైతులకు ఇబ్బంది ఏర్పడుతుంది నీటి ఎద్దడి వస్తుంది. యువతను చదువుకునే పిల్లలను వారికి మత్తు డ్రగ్స్ అలవాటు పడి వారిని బానిసలుగా చేసుకొని ఇసుక మాఫియా కు వాడుకుంటున్నారు. ఇసుక మాఫియాని హరి కట్టకపోతే రేపటి భావితరాల విద్యార్థులకు ఎంతో నష్టం కలిగే విధానం ఉంటుంది. యువత భవిష్యత్తు ఇసుక మాఫియా చేతిలో బలైపోతున్నాయి. దీని అరికట్టాలి. అరికట్టకపోతే రేపటి భావితరానికి ఒక బానిసలుగా చూడవలసి వస్తుంది. బానిసలుగా ఏర్పడుతుంది. ఇప్పటికైనా పోలీస్ శాఖ వారు గానీ, ఎమ్మార్వో రెవెన్యూ డిపార్ట్మెంట్ గాని, ఈ పరిస్థితిని అరికట్టకపోతే రేపు యువత పరిస్థితి అధ్మాన స్థితిలోకి వెళుతుంది. వారి సొంత లాభం కోసం ఇసుక మాఫియా యువతను వాడుకుంటూ వాళ్ళ జీవితాలను సర్వనాశనం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఈ ఇసుక మాఫియాని అరికట్టాలి. లేదు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఎదురవుతుంది. ఇసుక ట్రాక్టర్లకు బోలోరాలకు నెంబర్ పేర్లు ఉండవు వాటికి ఎలాంటి పర్మిషన్ ఉండవు పోలీసు వారు చూసి చూడనట్టు వాళ్ళని వదిలేయడంతోటే ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాళ్లు సరియైన పద్ధతి లో వాళ్ళ డ్యూటీ చేస్తే ఇసుక మాఫియా అనేది ఉండదు ఎంతో దుర్భరమైన జీవితం ఏర్పడుతుంది. ఇసుక మాఫియా తన సొంత లాభాల కోసం యువతను ఆకట్టుకొని యువత ను చెడుదారిలో పెడుతున్నారు. ఎవరన్నా ఇసుక ట్రాక్టర్లు పట్టించినట్టయితే వారి మీద కేసులు పెట్టి వారిని భయభ్రాంతుల గురిచేసి వారితో పంచాయతీలు పెట్టి వాళ్ళ మీద చేయి చేసుకోవడం, బెదిరించడం ఇసుక మాఫియా చేస్తుంది. ఎవరైనా బండిని పట్టించినప్పుడు ఆ బండి రెండు మూడు గంటలలో స్వేచ్ఛగా మల్ల ఇసుకలో తిరుగుతుంది. అది చూసి పట్టించిన వారికి కూడా పట్టించి ఏం లాభం అనే ఆలోచన వచ్చేస్తుంది. బండి పోలీస్ స్టేషన్ కి వెళ్ళగానే వేరే వారితో రికమండేషన్ చేసి టాక్టర్ విడిపించుకుంటున్నారు. ఒక టాక్టర్ బయటికి రాకుండా ఉంటే ఇంకొక ఇసుక మాఫియా చేయదు ఏ బండి దొరికిన సీల్ చేసే లోపల పడేస్తే ఇంకొకడు ధైర్యం చేసి ముందుకు రాడు మీరు వదిలేయడంతోటి స్వేచ్ఛగా ఇసుక దందా చేస్తున్నారు. డ్రగ్సను అరికట్టాలంటే గంజాయి వెంచర్ల మీద దృష్టి పెట్టాలి.





# బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రౌతు కళ్యాణ్



కోదాడ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రౌతు కళ్యాణ్‌ని నియమిస్తూ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రౌతు కళ్యాణ్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కృషి చేస్తానని, విద్యార్థులకు, యువకులకు నిరుద్యోగం స్కాలర్షిప్ సమస్యల పట్ల స్పందిస్తానని అందరికీ అందుబాటులో ఉండి సహకరిస్తానని అదే విధంగా నా ఎంపికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వ రావుకి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్య రెడ్డికి, కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణకి కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి శ్రేణులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ జన్మదిన వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహించాలన్న కేంద్ర పార్టీ పిలుపు మేరకు కోదాడలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మోదీ పాలనలో గత 10 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజక వర్గ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య, యశ్వంత్, వంగవీటి శ్రీనివాసరావు, సాతులూరి హనుమంతరావు, భాగ్యరాజ్, దుగ్గి వెంకటేష్, నరేష్, పటేల్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గర్భిణీలు పోషక విలువలున్న చిరుధాన్యాలను ఆహారంగా తీసుకొని రక్తహీనతను అధిగామించాలని శాలిగౌరారం మండల వైద్యాధికారి డాక్టర్ సూర్య శిల్ప అన్నారు.శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 8వ వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్య శిల్ప మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు నెల నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకొని పుష్టికరమైన పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యాంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌష్టికాహర గుజలాల్ శేఖర్ బాబు-రమణ దంపతులు సూపర్ వైజర్లు దయామణి, మరియా, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు,క్లబ్ సభ్యులు దునక వెంకన్న, రామడుగు వెంకట్రామ శర్మ, వావిలాల రామలింగయ్య శర్మ, దామెర్ల శ్రీనివాస్, మద్ది వెంకటరెడ్డి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.




# యువతను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : విద్యా ఉద్యోగాల విషయంలో కేంద్ర ప్రభుత్వం యువతను నమ్మించి మోసం చేసిందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిమల్లం మహేష్ అన్నారు. మంగళవారం శాలిగౌరారం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించకుండా మత విద్వేషాలను రెచ్చగొడుతూ కాలం వెళ్లదీస్తుందన్నారు. అధిక శాతం యువత కలిగిన మన దేశంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల నుంచి ఎటువంటి భవిష్యత్తు కార్యాచరణ లేకుండా వారికోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించకుండా యువతను మోసం చేస్తుందన్నారు. కావున వెంటనే యువతకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల నాయకులు బట్ట చిన్న సైదులు చలకాని కుమార్, చింత ప్రసాద్, బట్ట సాయి కుమార్ జూలూరు అరవిందలు పాల్గొన్నారు.

### తొమ్మిది నెలలుగా రాష్ట్రంతో పాటు

# ఉమ్మడి నల్గొండ జిల్లాలో పరిపాలన పడకేసింది

### మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి




మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమనంలో నడుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తయి చేసింది ఏమీ లేకపోగా ఉన్న వ్యవస్థలను కూడా సరిగా నడపలేకపోతున్నారు. విద్య, వైద్యంతో పాటు ప్రాజెక్టులకు నీళ్లు ఇవ్వలేకపోతున్నారు. ఉన్న వ్యవస్థలను నాశనం చేసి.. తెలంగాణ రాష్ట్రం అంటేనే భయపడేలా చేస్తున్నారు. ఉన్నవి కూలగొట్టడం తప్ప కొత్తవి నిర్మించే ఆలోచన, తెలివి ఈ ప్రభుత్వానికి లేదు. నల్గొండ జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు కూడా ఇద్దరికి ఇద్దరు దద్దమ్మ లాగా ఉన్నారు. కృష్ణ గోదావరి నీళ్ల విషయంలో ఇద్దరు మంత్రులకు అవగాహన లేదు. మంత్రుల నిర్లక్ష్యంతో నీళ్లన్నీ సముద్రం పాలవుతున్నాయి. మన పంటలు ఎండిపోతున్నాయి. గత 60 ఏళ్లలో కాంగ్రెస్ పాలనలో ఉన్న పరిస్థితులే. ఈ తొమ్మిది నెలలో పునరావతమవుతున్నాయి. ఖమ్మం జిల్లా మంత్రుల అత్యాశతోటి నాగార్జునసాగర్ కెనాల్ కు రెండు చోట్ల గండి పడడం వాస్తవం. మేము ఖమ్మంకు నీళ్లు తీసుకుపోవద్దు అనడం లేదు. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఖమ్మంతో పాటు మన జిల్లాకు కూడా నీళ్లు అందించాను. మా హయాంలో సాగర్ కాలువకు గండి పడితే ఏడు రోజుల్లో పూర్తి చేశాం. కానీ ఇప్పుడు 20 రోజులైనా దిక్కు లేదు. జిల్లా మంత్రులకు అక్రమ సంపాదన, బ్లాక్ బ్లాక్మెయిలింగ్ తప్ప పరిపాలన మీద సోయలేదు. మీరు తెచ్చిన జీవో 33 వలన సూర్యాపేట,నల్గొండ జిల్లాలకు ఎక్కువ నష్టం వాటిల్లింది. ఈ ప్రభుత్వం మెడికల్ కళాశాలలో చేరే విద్యార్థులకు అవకాశం కల్పిస్తారా లేదా అని చెప్పడం లేదు. గత పదేళ్ల పాలనలో 1000కి పైగా గురుకులాలు, 30కి పైగా మెడికల్ కాలేజీలు కెసిఆర్ నాయకత్వంలో ఏరకంగా ప్రారంభించబడ్డాయో ప్రజలు చూశారు. జిల్లా ఎస్పీతోపాటు ఇతర పోలీసు అధికారులకు చెప్తున్నా మీరు నిబంధనలను అతిక్రమించి చిన్న తప్పు చేసిన శిక్షకు అర్హులు. చట్ట ప్రకారమే పనిచేయండి మంత్రుల ఎమ్మెల్యేలు హుకుం జారీ చేస్తే తప్పుడు కేసులు పెడతామంటే ఊరుకోం. ఈ జిల్లాలో మీరు వదిలిపెట్టి పోయిన కరువును, ఫ్లోరైసిస్ వ్యాధిని మేము రూపుమాపినం. రాష్ట్రంలో అందరికీ రుణమాఫీ అమలు చేయాలి. వెంటనే రాష్ట్రంలో రైతు భరోసాని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ్ సింహ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్‌తో పాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

పూర్తిస్థాయిలో మార్పు రావాలని, లేనట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. తక్షణమే పాఠశాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, విద్యార్థులు దోమల బారిన పడకుండా తలుపులు, కిటికీలకు జాలీలు ఏర్పాటు చేయాలని, ఎలక్ట్రిక్ పనులను చేయించాలని, పాఠశాలలో తరగతి గదులు, టాయిలెట్స్ అన్నింటికీ మరమ్మతులు చేయించిన తర్వాత కలర్ వేయించాలని, తక్షణమే నోట్ బుక్స్, యూనిఫామ్ పంపిణీ చేయాల్సిందిగా డీఈఓను ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన లైట్లును సైతం ఏర్పాటు చేయాలని, చిన్నచిన్న మరమ్మతులు వెంటనే చేపట్టాలని, ఇవన్నీ వారంలోపు పూర్తి కావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల ఆవరణలో ఉన్న టాయిలెట్స్, మొదటి అంతస్తులో ఉన్న హాల్‌ను తనిఖీ చేసి వాటన్నింటినీ ఉపయోగంలోకి తీసుకురా వాలని ఆదేశించారు. ఎంఈఓ అరుంధతి, ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# వేరు వేరుగా తహసిల్దార్ కార్యాలయాలు అవసరం

(మొదటిపేజీ తరువాయి)

సుల భంగా పరిష్కరించేందుకు అవకాశం ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. ఇన్చార్జ్ ఆర్డిఓ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

### ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవము

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలోని ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి జెండా ఎగరవేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని తద్వారా సమాజంలో క్రియాశీల పాత్ర పోషించే అవకాశం కలుగుతుందని భవిష్యత్తులో మిమ్మల్ని ఉన్నతమైన స్థానంలో నిలపడానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పృథ్వీ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డాక్టర్ వి.మకట్ లాల్, ఎస్కె.ఆరిఫా అలాగే అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరు మారిస్తే వైశ్యజాతి తిరుగు బాటు తప్పదు

### తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వావిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్చి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో నిర్ణయించడాన్ని తుంగతుర్తి మండల ఆర్య వైశ్య సంఘం తీవ్రంగా ఖండించింది. పొట్టి శ్రీరాములు పేరు మార్చాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం విరామించుకోకపోతే వైశ్య సంఘం ఆధ్వర్యంలో తీవ్రమైన పోరాటం చేస్తాం. స్వాతంత్ర్య సమర యోధుడు.. అమరజీవి. భాషా ప్రయుక్త రాష్ట్రలు ఏర్పడడానికి ఆమరణ నిరాహారా దీక్ష చేసి సాధించిన మహానీయుని పేరు మార్చాలనే ప్రభుత్వ దుష్ట తలంపు సరికాదని అన్నారు. సురవరం పేరును కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు యూనివర్సిటీలకు పెట్టుకోవాలన్నారు. క్యాబినెట్ నిర్ణయాన్ని ఉపశమహరించోకొని యెడల ఆర్య వైష్యుల ప్రతాపాన్ని చవిచూడవలసి వస్తదని అన్నారు. ఈ సమావేశం ఆర్య వైశ్య మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మాశెట్టి వెంకన్న, తల్లాడాకేదారి. తల్లాడశ్రీను. బండారు నాగన్న. తల్లాడాభిక్సమ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి, పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం మండలం మాదాపూర్ రైతు వేదికలో రైతు నేస్తం, రైతు రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఇన్సూరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు వరిలో సుడిదోమ, ఆకుపచ్చ తెగులు, అపరాల సేద్యం గురించి వివరించారు. కొండాపూర్ గ్రామంలో పంట నమోదును పరిశీలించారు. రైతులకు వరి పత్తి పంటలకు అవసరమైన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డివిజనల్ అధికారి శాంతి నిర్మల, మండల వ్యవసాయ అధికారి శ్రీ ఉమా, వ్యవసాయ విస్తరణ అధికారులు పృథ్వి, తిరుమల్ రావు, రాకేష్, దివ్య, ఉమా, జెస్సి, రైతులు పాల్గొన్నారు

# 'ధరల పట్టిక'లను ప్రదర్శించని షాపులు

★ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న షాపు యజమానులు

★ మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతున్న జీరో వ్యాపారం



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃభువనగిరి పట్టణంలోని పలు షాపులు 'ధరల పట్టిక'లను ప్రదర్శించకుండనే నిత్యం వినియోగదారులను అయోమయమానికి గురి చేస్తున్నారు.ఒకే వస్తువును వివిధ షాపుల వారు వివిధ ధరలలో అమ్ముతున్నారని వినియోగదారులు వాపోతున్నారు.సంబందిత అధికారులు ధరల పట్టికలను ప్రదర్శించని షాపులవైపు చూడక పోవడంతో షాపు యాజమానులు తమకు ఇష్టమైన రేట్లతో ,అధిక ధరలతో అయా వస్తువులను అమ్ముతు వినాయోగదారుల జేబులకు చిల్లులు పెడుతున్నారని అంటున్నారు.గతంలో పట్టణంలోని అన్ని షాపులలో ధరల పట్టికలు ఉండేవని,కాని నేడు అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ,ధర్జాగా తమకు ఇష్టమైన రేట్లతో వ్యాపారంను మూడుపువ్వులుగా ఆరుకాయలుగా వ్యాపారం సాగుతున్నది.ఇకనైన సంబందిత అధికారులు పట్టణంలోని షాపులను పరిశిలించి,ధరల పట్టికలు లేని షాపులపై చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారులు కోరుకుంటున్నారు.

# 'మన వార్డుకు- మన చైర్మన్'

భువనగిరి మేజర్‌న్యూస్‌ః 'మన వార్డుకు- మన చైర్మన్' కార్యక్రమములో భాగంగా మంగళవారం భువనగిరి పట్టణంలోని 35వ వార్డు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి వార్డులో పర్యటించారు.ఈ సందర్బంగా వార్డులోని ప్రతి ఇంటిని సందర్శించి,వార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆర్ధిక పరమైన సమస్యలు లేనటు వంటి వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు.ఆర్ధిక పరమైన వాటిని సంబందిత అధికారులతో మాటలాడి,అనుమతులు తీసుకుని వాటిని కూడ పరిష్కరించడం జరుగుతుందని ప్రజలకు తెల్పారు.వార్డులలో చిన్న చిన్న సమస్యలు తమ దృష్టికి రాకపోవడంతో అట్టి సమస్యలు పెద్దగా తయారు అవుతున్నాయని,వాటిని దృష్టిలో పెట్టుకుని తాను వార్డులను పర్యటిస్తున్నట్టు తెల్పారు.ఈ కార్యక్రమములో మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి,వార్డు కౌన్సిలర్ తంగళ్లపల్లి శ్రీవాణీ రవి కుమార్,అధికారులు,సిబ్బంది పాల్గోన్నారు.

# జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిని సన్మానించిన వికలాంగుల హక్కుల పోరాట సమితి

భువనగిరి మేజర్‌న్యూస్‌ఃజిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిగా పదవీ భాధ్యతలను స్వీకరించిన నర్సింహరావును యాదాద్రిభువనగిరి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా అధి కారి నర్సింహరావు మాటలాడుతు జిల్లాలోని మహిళ,శిశు,వికలాంగుల మరియు వయోవృద్దులు సంక్షేమానికి అందరి సహకారం అవసరం అని అన్నారు.జిల్లాలోని అన్ని స్వచ్చంద సంస్దల ప్రతినిధుల సహకారంతో సమస్యలను పరిష్రాం చేయుటకు కృషి చేస్తానని తెల్పారు. ఈ సన్మాన కార్యక్రమములో పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ,బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్,విఎచ్‌పిఎస్ నాయకులు సింగారం రమేష్,మచ్చ ఉపేందర్, లాలయ్య తదితరులు పాల్గోన్నారు.

# రాయగిరి గౌడ సంఘం అధ్యక్షులుగా గడ్డమీది చంద్రయ్య గౌడ్

భువనగిరి మేజర్‌న్యూస్‌ఃభువనగిరి మున్సిపాలిటీ పరిదిలోని రాయగిరి కల్లుగీత కార్మిక సహకార సంఘం అధ్యక్ష ఎన్నికలలో మంగళవారం జరిగిన ఎన్నికలలో గడ్డమీది చంద్రయ్య గౌడ్‌ను మూడవ సారి కూడ ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా నూతన అధ్యక్షుడిగా చంద్రయ్య మాటలాడుతు తన నియమకానికి క1షి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదంలు తెల్పారు.నిత్యం గీత కార్మికుల అభ్యున్నతి కోసం అందరిని కలుపుకుని ముందుకు సాగుతానని తెల్పారు.గీత కార్మికుల సంక్షేమమే తన ముందున్న కర్తవ్యం అని తెల్పారు.ఈ కార్యక్రమములో సూదగాని నర్సింహ గౌడ్,సార నర్సిహ గౌడ్,బత్తిని పాండు,సుధాకర్,చంద్రమౌళి,గంగాదేవి స్వామి,జితేందర్,కృష్ణ,వీరస్వామి,జహంగీర్,చంద్రయ్య,రాజు,యాదగిరి,మల్లయ్య, బిక్షపతి,పాండు,అనిల్ తదితరులు పాల్గోన్నారు.

# ఇంటింటికి తాగునీరు అందించేందుకే గ్రామ మంచినీటి సహాయకులు

## - ఆర్.డబ్ల్యూ.ఎస్ఎస్.ఈ దేశెట్టి వెంకటేశ్వర్లు

## - నాలుగు రోజుల శిక్షణను ప్రారంభించిన ఏస్ఈ

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఇంటింటికి తాగునీరు అందించేందుకే గ్రామ మంచి నీటి సహాయకులు అని నల్గొండ జిల్లా మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజినీర్ దేశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయం మందిరంలో గ్రామ మంచి నీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలలో నీటి సరఫరాలో ఇబ్బందులను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లలో ఒకరిని గ్రామ మంచి నీటి సహాయకులుగా సేవలను ఉపయోగించు కుంటుందన్నారు. వీరికి నాలుగు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. అందులో భాగంగా మునుగోడు మండలంతో పాటు చండూరు మండలం నుండి 13 గ్రామ పంచాయతీలు కలిపి మొత్తం 40 గ్రామ పంచాయతీల సిబ్బందికి మునుగోడు లో ఈ నెల 24 నుంచి 27 వరకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నా మని తెలిపారు. నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడడానికి మొదటిరోజు చేతి పంపుల మరమ్మత్తు పై మాస్టర్ ట్రైనలతో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు.రెండో రోజు తాగునీటి మోటర్ మరమ్మత్తులపై మూడో రోజు నీటి నాణ్యత ను ఏ విధంగా తెలుసుకోవాలని విషయంపై తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు.నాలుగో రోజు పైపులైన్ లీకేజీ మరిమత్తుపై శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ జారి చేస్తామని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా నవంబర్ మొదటి వారం వరకు అన్ని మండలాల్లో శిక్షణను పూర్తి చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ ముజు బుద్దిన్, డిఎల్పిఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కే.పూజ, ఎంపీఓ కే.స్వరూప రాణి,ఏ.ఈ లు మణిదీప్, అజయ్ కుమార్, ట్రైనర్లు మల్టీ పర్పస్ వర్కర్లలు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఆరు చెట్లను పంపిణీ చేసిన చైర్మన్

భువనగిరి, మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెపట్టిన వనమహోత్సవంలో భాగంగా భువనగిరి పట్టణంలోని 5,6,7,18 వార్డులలో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ ప్రతి ఇంటికి ఆరు పండ్ల మొక్కలను అందించారు.ఈ సందర్బంగా చైర్మన్ మాటలాడుతు ప్రతి ఒక్కరు ఇచ్చిన ఆరు మొక్కలను భాధ్యతయుతంగా పెంచి,వాటి ఫలాలను అందుకోవాలని తెల్పారు. దినితో పర్యవరణంను కాపాడిన వారం అవుతామని తెల్పారు.ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు ఆబోతుల కిరణ్ కుమార్,తుమ్మల అనురాధ పాండు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# "సేవా స్పూర్తి - జాతీయ కీర్తి"

## కేఆర్ఆర్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్‌లో ఉన్న కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మంగళవారం ప్రోగ్రాం అధికారి, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఎస్ చైర్‌పర్సన్ ఎన్. రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్ఎస్ఎస్‌లో విద్యార్థులు భాగస్వాములు కావడం ద్వారా "నాకోసం కాదు - మీకోసం" అనే నినాదంతో విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా, సేవలో భాగస్వాములైన వారికి మానవీయ విలువలు నేర్పి, సమాజం పట్ల బాధ్యతను పెంచి, ఆత్మవిశ్వాసాన్ని, సేవా దృక్పథాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుందని అన్నారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రామాలలో ఉన్న నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతూ ప్రజలకు మూడవిశ్వాసాలపై అవగాహన కలుగజేస్తూ, ప్రతి ఒక్కరూ ఇంటికో మొక్క నాటే విధంగా ప్రచారం చేయాలన్నారు. ఎన్.ఎస్.ఎస్ డే సందర్భంగానిర్వహించిన పాటల పోటీలు, వక్తృత్వ పోటీలు, వ్యాస రచన పోటీలులో గెలుపొందిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్స్ ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.లక్ష్మయ్య,ఆర్. పిచ్చిరెడ్డి, జి. యాదగిరి, వి.బల భీమారావు, ఆర్.రమేష్ శర్మ, బి.రమేష్ బాబు, జి.వెంకట రెడ్డి, పి.తిరుమల, యస్.గోపి కృష్ణ, యం.చంద్రశేఖర్,యస్. కె.ముస్తఫా, నరసింహారెడ్డి, కె.శాంత య్య, అన్వేష్, ఆర్. చంద్రశేఖర్ గౌడ్,యస్. వెంకటాచారి, టి.మమత, డి.ఎస్. రావు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓల్డ్ సిటీ దుర్గామాత వ్యవస్థాపక కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా అంకం సాయి ఏకగ్రీవ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి ఓల్డ్ సిటీ (పాతబస్తీ) దుర్గా కమిటీ వ్యవస్థాపక కార్యవర్గాన్ని మంగళవారము స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో వివిధ యువజన సంఘాల మరియు కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా అంకం సాయి, ఉపాధ్యక్షులు మిర్యాల భాస్కర్, వంగూరి భానుచందర్, ప్రధాన కార్యదర్శి కట్కూరి లింగస్వామి, కోశాధికారి చెరుకు వెంకటేష్, సహాయ కార్యదర్శిగా చెరుకు శ్రీకాంత్, చేరాల శ్రీకాంత్, శెట్టి మణిశంకర్, సహాయ కోశాధికారిగా తన్నీరు ధీరజ్, గౌరవ సలహాదారులుగా మోటే రాజు, అంకం వినోద్, కొయ్యడ శ్రీనివాస్, వంగూరి పాండు, గునిగంటి వెంకటేష్, పుప్పాల రవి ,వంగూరి క్రాంతి కుమార్,చింతల ప్రకాశ్, నక్క శేఖర్, చేరాల కిరణ్ కుమార్, చేరాల సుధీర్ కుమార్,డబ్బికార్ శ్రీను, చెక్క పోశాలు, కౌడే మల్లేష్, బత్తుల బాలాజీ, సబ్బుగాని శంకర్, కార్యవర్గ సభ్యులుగా చెక్క శ్రీకాంత్, వంగూరి రాము, నక్క శివ కుమార్, బాత్క నరేష్, గడ్డం సుమన్,గుణిగంటి శంకర్, బొడిగె సాయి, చేపూరి శ్రీనాథ్, మైల మధు, డబ్బీకార్ అభిషేక్, బల్ల శ్రీకాంత్, గౌరవ సభ్యులుగా మోటే మహేష్, నక్క శ్రీనివాస్, దేనమోని రాజు, గడ్డమీది నాగరాజు, వంగూరి బాలరాజు, పొనమోని ధనంజి, గోశిక కార్తీక్, వంగూరి శివ, ముగులోజు శివ కుమార్, సభ్యులుగా బోడ సత్యనారాయణ, అంకం నవీన్, తంగెళ్ల బాలకృష్ణ, కస్తూరి అనిల్, గంజి ఉపేందర్, చేరాల నిఖిల్, బాలమైసి నవీన్, జొర్రిగల రాకేష్, పుప్పాల సతీష్, గుండు సురేష్, బల్ల శ్రీను, బోడ రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఒక దేశం ఒక ఎన్నిక సరైనది కాదు

## - మాయ కృష్ణ

భువనగిరి మేజర్‌న్యూస్‌ఃఇటీవల కేంద్రంలోని ప్రభుత్వం దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలకు ముందుకు పోవుతున్న వేళ,ఇది సరైన విధానం కాదు అని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు.ఈ సందర్బంగా పట్టణంలోని రాంనగర్ శాఖ మహసభ బూస కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో మాయ కృష్ణ పాల్గోన్ని మాటలాడుతు దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు ఒకే దేశం-ఒకే ఎన్నిక విధానంను వ్యతిరేఖిస్తున్నాయని తెల్పారు.కాని ఎన్డియే ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తు ముందుకు పోతుందని తెల్పారు.అన్ని రాజకీయ పార్టీ అబిప్రాయాలను కూడ పరిగణలోకి తీసుకోవాలని తెల్పారు.కాంగ్రేస్ ప్రభుత్వం రాష్ట్రంలో కి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న ఇచ్చిన హమీలను అమలు చేయడంలేదు అని అన్నారు. అనంతరం ఈ మహసభలో నూతన కార్యదర్శిగా బందుల ఎల్లయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమములో గందమల్ల మాతయ్య,వనం రాజు,జంగయ్య, సంజీవ,దయానంద్, శంకర్ పాల్గోన్నారు.

# పాడి రైతుల సమస్యలపై ధర్నాను జయప్రదం చేయండి

## - మాటూరి బాలరాజుగౌడ్

భువనగిరి మేజర్‌న్యూస్‌ఃసెప్టెంబర్-26వ తేదిన పాడిరైతుల సమస్యలపై చెస్తున్న ధర్నా కార్యక్రమమును జయప్రదం చేయాలని మాటూరి బాలరాజు గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా మాటలాడుతు తెలంగాణ పాల ఉత్పత్తిదారుల సంఘం,టి.జి విజయ డెయిరి పరిరక్షణ సమితి ఆద్వర్యంలో రాష్ట్రంలో పాడి రైతులు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారం కోసం ,చేస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమము హైద్రాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్నట్టు తెల్పారు.

## ఆలేరు మాజీ ఎమ్మెల్యే పై

# అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు క్షమాపణ చెప్పాలి

### టిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ కర్రె వెంకటయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్‌కి లేదని గుర్తు చేశారు. స్థాయిని మరిచి విమర్శలు చేయడం బాలరాజ్ గౌడ్‌కి తగదని టిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ కర్రె వెంకటయ్య హితవు పలికారు. మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో యాదగిరిగుట్ట దేవస్థానంకి నయా పైసా తేలేని ఎమ్మెల్యే ఐలయ్య చేతగాని తనానికి నిదర్శనం అని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి తోటి కొట్లాడి యాదగిరిగుట్ట అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే దమ్ము బీర్ల ఐలయ్యకు లేదని తెలిపారు. కెసిఆర్ హయాంలో యాదగిరిగుట్ట ఎంతో అభివృద్ధి చెందిందని తెలంగాణ ప్రజలందరికీ కెసిఆర్ ఒక పవిత్ర పుణ్యక్షేత్రాన్ని అందించారని తెలిపారు. సమైక్య పాలనలో అభివృద్ధికి నోచుకపోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్‌ని తెలంగాణ రాష్ట్రం ఏర్పాట తర్వాత ప్రత్యేక దృష్టి పెట్టి కెసిఆర్ దాదాపు 1200 కోట్లతో ఒక పవిత్ర పుణ్యక్షేత్రాన్ని నిర్మించారని కాంగ్రెస్ వాళ్లు తెలుసుకోవాలని సూచించారు.

# పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి

### – కలెక్టర్ హనుమంత్ కే.జండగే



భువనగిరి కలెక్టరేట్ మేజర్‌న్యూస్ః జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను పరిశు భ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే సంబందిత అధికారులను ఆదేశాంచారు. ఈ సందర్భంగా వలిగొండ మండలంలోని టేకులసోమవారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. 9,10వ తరగతుల విద్యార్థుల దగ్గరకు పోయి సోషల్ సబ్జెక్ట్‌లపై మరియు సైన్స్ సబ్జెక్ట్‌లకు సంబందించిన వాటిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదువులో వెనుకు బాటలో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులను తీసుకోవాలని సూచిం చారు. పాఠశాలలో చెపట్టిన అమ్మ అదర్శ పాఠశాల పనులను పరిశీలించి నారు. పాఠశాల లో నీరు నీల్వ ఉండ కుండ చూసుకోవాలని కోరారు. పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంత ఉండే విధంగా చూసుకోవాలని తెల్పారు. డ్రైనేజీ పనులను సరిగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. మిటిలిన పనులను వారం లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో మండల అభివృద్ధి అధికారి జితేందర్‌రెడ్డి, మండల పంచాయితీ అధికారి కేదారేశ్వర్, ఎచ్ఎం కనకదుర్గ పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్

### మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండలం మంచ్యాతండా గ్రామపంచాయతీ పరిధి లోని సీతారాంతండాకు చెందిన టిఆర్ఎస్ కార్యకర్త లాకావత్ సోమ్లా గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాతు చనిపోగా అతని భార్య జయమ్మకు మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్ 2 లక్షల రూపాయల చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకు ఈ బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మాజీ మాజీ ఎంపీటీసీ మాన్సింగ్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రాములు నాయక్, గోపగాని వెంకన్న, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

## ఎడమ కాలువ గండ్ల పనులు పూర్తయ్యాయి

# నేడు నీరు విడుదల చేస్తాం

### భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి





కోదాడ, మేజర్‌న్యూస్ : సాగర్ ఎడమ కాలువకు పడ్డ గండి పనులు పూర్తయ్యాయని, నేడు ఎడమ కాలువకు నీరు విడుదల చేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇటీవల వరదల వల్ల నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద ఎడమ కాలువకు పడ్డ గండి ప్రదేశంలో జరుగుతున్న మరమ్మతు పనులను, ఆర్కే మేజర్‌తో పాటు నారాయణపురం చెరువు తోపాటు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని కాలవల, చెరువుల గండ్ల పనులను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సంబంధిత అధికారుల తో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కాలవకు పడ్డగండ్లకు మరమ్మత్తులు చేయడంలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత శాఖ అధికారులపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సస్పెండ్ చేస్తానంటూ హెచ్చరించారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం కాలవల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించడం వలననే నేడు వరదలకు గండ్లు పడ్డాయని విమర్శించారు. అధికారులు సిబ్బంది సరిపడా లేకపోవడం కాలువల పర్యవేక్షణ లేకపోవడం వలన ఈ సంఘటన చోటు చేసుకుందన్నారు. బారాస ప్రభుత్వం నీటిపారుదల శాఖను నిర్వీర్యం చేసింది చాలక నిందలు వేయడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదలపై బురద రాజకీయం చేయవద్దని బారసా నాయకులకు ఇతవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక700 మంది ఏఈలను నియమించామని, వారికి శిక్షణ పూర్తయిందని,ఈనెల 26న ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తామని తెలిపారు. త్వరలో 1800 మంది లస్కర్ల నియామకాన్ని చేపడతామన్నారు. మాది రైతు పక్షపాత ప్రభుత్వమని పునర్ఘటించారు. రైతుల సంక్షేమాన్ని పంటలను కాపాడేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. 50 సంవత్సరాల అనంతరం పెద్ద విపత్తు వచ్చిన గంటలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క, మంత్రివర్గ మొత్తం క్షేత్రస్థాయిలో స్పందించి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. సూర్యాపేట జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో పంట పొలాల్లో చేరిన నీటిని తొలగించేందుకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. వరద తగ్గగానే 48 గంటల్లో ఎస్టిమేషన్ ఏసి, షార్ట్ టెండర్లను పిలిచి యుద్ధ ప్రాతిపదినా పనులు చేపట్టినట్టు తెలిపారు. మంత్రి వెంట ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్,జిల్లా ఎన్ఎస్పి అధికారులు, రెవె న్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు సాగర్ ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కోదాడ మాజీ ఎంపీపీ వంగవీటి రామారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, పాటు నడిగూడెం, చిలుకూరు మండల కాంగ్రెస్ నాయకులు, హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషి ఫలితంగానే గంధమల చెరువుకు నీరు

### సుంకే ప్రసాద్

రాజాపేట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషి ఫలితంగానే ఆలేరు నియోజకవర్గంలో అతి పెద్దదైన గంధమల చెరువు నిండి అలుగు పోస్తుందని కాంగ్రెస్ నాయకులు సుంకే ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనడానికి గంధమల చెరువు ఉదాహరణ అని వర్షాలు లేక తీవ ఇబ్బందుల్లో ఉన్న రైతుల కష్టాలను చూసి,రైతు బిడ్డ అయిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో మాట్లాడి మల్లన్న సాగర్ నుంచి వచ్చే జలాలను గంధమలకు మళ్లించి చెరువును నింపడంతో యాదగిరిగుట్ట,రాజాపేట,ఆలేరు మండల ప్రజలు రైతాంగమంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు.

# ప్రజల పాలనలో ప్రజా సమస్యలు పట్టవా

### - అర్హులైన వారందరికీ రుణ మాఫీ చేసి ఇళ్లస్థలాలు ఇవ్వాలి

### - విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రతినిధులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోరా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని పారిశుధ్యం లోపించి విష జ్వరాలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాల సోకి అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య దోపిడిని అరికట్టాలని సూచించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో సురక్షితమైన మంచినీరు అందించాలని, పంటలు ఎండిపోకుండా సాగునీరు ఇవ్వాలని కోరారు. అంతర్గత డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, దాని ఫలితంగా మురుగునీరు రోడ్లపై చేరి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తక్షణమే డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అరులైన వారందరికీ, జర్నలిస్టులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, ఎండి అంజాద్, లక్ష్మీనారాయణ, దయానంద పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటీకల్ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా మంగళవారం కొరటికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డిని హైదరాబాదులోని తన నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కొరటికల్ నుండి శిర్దేపల్లి గ్రామం వరకు 4.30 కిలోమీటర్ల రోడ్డుకు 3.45 కోట్లు, కొరటికల్ నుండి మునుగోడు వరకు వయా దుబ్బ కాలువ మీదుగా ఉన్న రోడ్డు కు 50 లక్షల తో పాటు కొరటికల్ దుబ్బాకాలువ గ్రామాల మధ్య సోలిపురం వాగు పైన చెక్ డ్యాం, దుబ్బకాలువ లక్ష్మీదేవి గూడెం గ్రామాల మధ్య మర్రి వాగుపై చెక్ డ్యాం నిర్మాణపనులకు 4 కోట్ల పైచిలుకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన అభివృద్ధి పనులకు కూడా నిదులు వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడంతో కొరటికల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి,ఆరకంటి పాపయ్య, బొడ్డుపల్లి వెంకన్న, మందుల స్వామి, మురారిశెట్టి యాదయ్య, చిలకరాజు నరసింహ, రామలింగం, అంజయ్య, యాదగిరి, ఓర్సు వెంకన్న పాల్గొన్నారు.

# నగరంలో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు

## జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి కాటా అధికారులకు ఆదేశం



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : హైదరాబాద్ నగరంలో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా నియంత్రించడంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి అధికారులు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ల సమన్వయంతో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు ప్రబలకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టారు. ప్రతి పి.హెచ్.సి, బస్తీ దవాఖానా, ప్రభుత్వ ఆసుపత్రులలో డెంగ్యూ కు సంబంధించిన పరీక్షలు చేసి 24 గంటల్లో పాజిటీవ్/నెగిటీవ్ వివరాలను ప్రజలకు అందిస్తున్నారు. సంబంధితుల ఫోన్లకు వాట్సప్ మెసేజ్ పంపిస్తున్నారు. గుర్తించిన కేసులకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చికిత్స లు అందిస్తున్నారు. నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంతో పాటు యాంటీ లార్వా ఆపరేషన్ లు, ఫాగింగ్, పైరిత్రమ్ రసాయనాలను స్ప్రే చేయడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతు ంది. వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి కాలనీలలో ఇంటింటికి వెళ్లి విస్తృఎత ప్రచారం చేయడంతో డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టాయని చెప్పవచ్చు. గత మూడు సంవత్సరాల నుండి కేసులను గుర్తించిన ఏరియాలను హాట్ స్పాట్ గా గుర్తించి వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది. ప్రజలు దోమల వ్యాప్తిని నివారించడంలో భాగంగా ఇళ్లలో నీరు నిల్వ ఉండే డ్రమ్ లు, కుండలు, ఓవర్ హెడ్ ట్యాంక్ లలో ఉండే నీటిని కనీసం వారానికి ఒక సారి తొలగించి శుభ్రంగా కడిగి ఆరబెట్టిన తర్వాత నీటిని నింపుకొని వాడుకున్నట్లైతే డెంగ్యూ, మలేరియా మొదలగు జబ్బులు రాకుండా నివారించవచ్చని పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా పూల కుండీలు, కూలర్ లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మంచి పౌష్టికాహారం, ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవాలి. ప్రజలు పరిశుభ్రతతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్స్ తదితర వ్యాధులకు గురైతే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేసుకుని తగిన చికిత్సలు పొందాలని జిహెచ్ఎంసి వైద్యాధికారులు నగర ప్రజలను కోరారు.

## ఫార్మా సైంటిస్టు చామర్తి వేదానంద శర్మ ఇకలేరు



ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃముషీరాబాద్లోని జవహర్నగర్కు చెందిన ఫార్మా సైంటిస్టు చామర్తి వేదానంద శర్మ (73)ఇక లేరు. 22న ఆదివారం రాత్రి గం.11.30 హఠాత్తుగా తీవ్రగుండెనొప్పి రావడంతో స్థానిక ఆసుపత్రికి కుటుంబసభ్యులు తరలించారు. మార్గమధ్య లోనే ఆయన తుదిశ్వాస విడచారు.వేదానంద శర్మ బాలానగర్ ఐడీపీఎ ల్లో సైంటిస్టుగా సుమారు 20యేళ్ళపాటు సేవలు అందించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్, బీజేపీ నేతలు చందు,రాజ్మోహన్, స్థానిక కాంగ్రెస్ నేత సంజీవ్రెడ్డి, కవి దీవి సుబ్బారావు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ టి.గౌరీశంకర్ తదితరులు వేదానంద శర్మ అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు. ఆయన హఠాన్మరణం పొందడం బాధాకరమని సంతాపం వ్యక్తం చేసారు. వేదానంద శర్మ సోదరులు చామర్తి వాణీశ్వరశాస్త్రి, వాచస్పతిలు మాట్లాడుతూ ఫార్మా సైంటిస్టుగా వేదానంద శర్మకు మంచి కీర్తి ఉందని అన్నారు. జహీరాబాద్, షోలాపూర్ తదితర ప్రాంతాల్లో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు వేదానంద శర్మ విలువైన సూచనలు అందించాడని తెలిపారు. వేమనారెడ్డి వికారాబాద్లో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు వేదానంద శర్మ విలువైన సలహాలు అందించారని తెలిపారు.ఆంగ్ల భాషై వేదానంద శర్మకు మంచి పట్టు ఉందని చామర్తి సోదరులు తెలిపారు.. సైంటిస్టు, మంచి వ్యక్తిత్వం, మితభాషి, సహృదయుడు వేదానంద శర్మ అని ఎమ్మెల్యే ముఠాగోపాల్ నివాళులు అర్పించారు.

## శ్రీ తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీకి పాల్పడుతున్న

# అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించాలి

●అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ● శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఒక్కరోజు దీక్ష ● కలియుగ వెంకటేశ్వర స్వామి వారి భక్తులందరు పాల్గొనాలి

డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; తిరుమల లడ్డు పవిత్రత ను కాపాడాలని, భక్తులకు కలిగిన అనుమానాలను నివృఎత్తి చేయాలనీ, దొషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ రేపు బుధవారం నామాలగుండు లోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లాస్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీ నోముల ప్రకాష్ రావు సహకారం తో ఒకరోజు దీక్ష చేయనున్నట్లు అధ్యక్షులు శ్రీ గుర్రం పవన్ కుమార్ గౌడ్ నేడు విడుదల చేసిన పత్రిక ప్రకటన లో తెలిపారు. ..... ప్రతి ఏడు వచ్చే వైకుంఠ ఏకాదశి రోజున ఆ స్వామి వారిని దర్శించుకో కుండా ఉండలేమాని అయన వివరించారు..ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధి పొందిన తిరుమల స్వామి వారి లడ్డు తయారీలో అపవిత్రం జరిగిందని ఆరోప ణలు రావడం ఎంతో దురదృఎష్టం.... భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా జరుగుతున్న ప్రచారం పై తిరుమల అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతయినా ఉంది... జరుగుతున్న ప్రచారం పై తిరుమల అధికారులు శాస్తోత ంగా శాంతి హోమాలు చేసుకుంటూ, సంప్రోక్షణ కార్యక్రమం చేయడం తో చేతులు దులువుకుంటున్నారు, కానీ ఈ చర్యలకు సహకరించిన అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలని పవన్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.... ఈ చర్యను కండిస్తూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన




ప్రయాచిత్తా దీక్ష కు తాము పూర్తి మద్దతు ఇస్తునట్లు అయన పేర్కొన్నారు.

## రాష్ట్ర జాతీయ-అంతర్జాతీయ ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ప్రొత్సాహం-క్రీడా అధికారి సుధాకర్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సూచనలమేరకు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ప్రొత్సహించడానికి దరఖాస్తులను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా యువజన,క్రీడా అభివద్ధి అధికారి సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు తమ క్రీడా ప్రతిభకు సంబంధించిన వివరములను ,సర్టిఫికేట్లు,ఆధార్ కార్డు,రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలను దరఖాస్తుకు జతచేసి వారి కార్యదర్శులు,శిక్షకులు,వ్యాయామ ఉపాధ్యాయులద్వారా ధృవీకరించి నేడు సెప్టెంబరు,25వ తేది సాయంత్రం5.00 గంటలలోపు జింఖానా గ్రౌండ్సలోని జిల్లా యువజన,క్రీడా కార్యాలయంలో సమర్పించాలని ఆయన తెలిపారు. ఇతర వివరములకు ఎస్.రవి మొబైల్ నెం.9293312848,రేయ్ శ్రీనివాస్ మూర్తి మొబైల్ నెం.9985348889ను సంప్రదించాలని ఆయన కోరారు.

## అర్హులైన నిరుద్యోగ యువత శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి-జిల్లా అధికారి ఇలియాజ్ అహ్మద్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన కార్యక్రమంద్వారా అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన విద్యావంతులైన నిరుద్యోగ మైనార్టీ యువతకు శిక్షణ, ఉపాధి,ప్లేస్మెంట్ ప్రొగ్రామ్ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాజ్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. ముస్లింలు,బౌద్ధులు,పార్సీలు,సిక్కుల,జైనులకు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్తో గుర్తింపు పొందిన అనుబంధించబడిన ప్రముఖ శిక్షణా సంస్థలద్వారా వివిధ వృత్తి పరమైన అలాగే ఐ.టి. నైపుణ్యాలలో ఉచిత స్వల్పకాలిక నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించబడుతుందని ఆయన పేర్కొన్నారు. స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ మొదలైన వాటితో అనుబంధాల గుర్తింపు ఉన్న ఏదైనా ఇతర ప్రభుత్వ సంస్థ,పిల్లలు,బంధువులకు జీవనోపాధికోసం సంపాదించే కొద్ది మందికి ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో సరైన ఉద్యోగాలు పొందడానికి,స్వయం ఉపాధి వ్యవస్థాపకత కేంద్రాలు,క్రియాశీల యూనిట్లను ఏర్పాటు చేయడానికి వారికి నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం,ఈ కింది డిమాండ్ ఆధారిత వృత్తిపరమైన నైపుణ్యాలు,కోర్సుల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణను అందించడానికి రాష్ట్రంలోని శిక్షణ సంస్థల నుంచి టిజిఎంఎఫ్సీ ప్రతిపాదనలను ఆహ్వానిస్తుంది,కోర్సుల వ్యవధి 3నుంచి 6 నెలలవరకు ఉంటుందని ఆయన తెలిపారు. శిక్షణ సంస్థలు ప్రతిపాదనలను నాంపల్లి పబ్లిక్ గార్డెన్లోగల హజ్ హౌజ్ రజాక్ మంజిల్ వి.సి. అండ్ మేనేజింగ్ డైరెక్టర్,5వ అంతస్థు,టిజిఎంఎఫ్సీ ప్రధాన కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలను దరఖాస్తు ఫార్మాట్ హైదరాబాద్లోని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించవచ్చని,మరింత సమాచారంకోసం మొబైల్. 040-23244501 అనే నెంబర్ను సంప్రదించాలని ఆయన కోరారు.

## 10వ తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై అవగాహన సదస్సు





హైదరాబాద్ మేజర్ న్యూస్ : దిల్ సుఖ్ నగర్ నారాయణ పాఠశాల విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కెరియర్ ఒరియెంటేషన్ సెమినార్ నిర్వహించారు . నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులు ఎలా స్థిరపడం అని సతమతవవుతూ, సందిగ్ధంలో జీవిస్తున్న 10 వ తరగతి విద్యార్థులకు దిల్ సుఖ్ నగర్ నారాయణ విద్యాసంస్థ. యాజమాన్యం కెరియర్ ఒరియెంటేషన్ సెమినార్ ని ఎ.జి. ఎం. హేమాంబర్ ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సదస్సుకు పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ , ఎ.ఒ. కిరణ్ మేడమ్ , మరియు ముఖ్య అతిథులుగా రాధాకృఎష్ణ కళాశాల బిన్ , పాఠశాల జి.యమ్, కె.గోపాల్ రెడ్డి , మరియు గౌరవ అతిథులుగా విజయ్ టికి , ఆర్ అండ్ హెడ్, (కో స్కూల్స్), పద్మ రాణి (నారాయణ బైపిసి డీన్ ) హజరయ్యారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల, వారి తల్లి దండ్రుల సందేహాలను పాఠశాల ప్రిన్సిపల్ అనిమార్ మరియు అధ్యాపక బృఎందం స్పష్టమైన, సమాధానాలను అందించారు

## ఐజి కాలనీ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టిన కార్పోరేటర్



కాప్రా,మేజర్ న్యూస్..సోమవారం రాత్ర కురిసిన వర్షానికి చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజి కాలనీ వంతెన వద్ద కల్వర్టులో నీటీ ప్రవహాం ఎక్కువై వర్షపు నీరు రోడ్డు పైన ప్రవహించింది.దీంతో స్థానికులు కార్పోరేటర్ బొంతు శ్రీదేవికి సమాచారం అందించటంతో వెంటనే స్పందించిన అమె జిహెచ్ ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు,యుజిడి బృఎందంతో పనులు చేపట్టారు. కల్వర్టు లో జెసిబి సహాయంలో చెత్తా చెదారంను తోలగించి,చుట్టుప్రక్కల ఉన్న చెట్లు మట్టి వ్యర్థాలను తోలగించి నాలాలో నీరు సాఫీగా ప్రవహించేలా పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐజికాలనీ అధ్యక్షులు ముత్యాలు,కాలనీ ప్రతినిధులు నజీర్,వెంకట్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్,రాజుగౌడ్,గోపాల్,హీరాలాల్ నాయక్,గణేష్ గౌడ్,సదానంద్,భానుచందర్,శ్రీను ,మురళీ గౌడ్ పాల్గొన్నారు.



## సహాయం

వత్స కన్వీనర్,వెస్సో ట్రస్టు అధ్యక్షులు బంగారు తాతారావు బృందం చే విజయవాడ, ఖమ్మంలో వరద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహకారం, నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. -ముషీరాబాద్,మేజర్న్యూస్

# హైదరాబాద్‌లో గోల్ఫ్ టోర్నమెంట్




- ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు
- తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 2024
- 126 మంది గోల్ఫర్లు రాక
- ప్రైజ్ మనీ కోటి రూపాయలు

జబ్బిహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాదు గోల్ఫ్ అసోసియేషన్ (హెచ్జీఏ), ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ) ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు 'తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 2024' ను హైదరాబాదు గోల్ఫ్ క్లబ్‌లో నిర్వహించనున్నట్లు ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ) సీఈవో ఉత్తమ్ సింగ్ ముండి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి రూపాయలు ప్రైజ్ మనీ గల ఈ ఈవెంట్ ప్రో-యామ్ ఈవెంట్ ఈనెల 25న జరగనుందని చెప్పారు. ఈ టోర్నమెంట్‌లో 126 మంది గోల్ఫర్లు (123 ప్రొఫెషనల్స్, 3 ఔత్సాహికులు) పాల్గొంటారన్నారు. ఈ టోర్నమెంట్ ఐజీపీఎల్ (ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్) ప్రెజెంటింగ్ పార్ట్‌నర్‌గా, తెలంగాణ టూరిజం అసోసియేట్ పార్ట్‌నర్‌గా, డీఎస్ఆర్ బిల్డర్స్ పవర్డ్ బై పార్ట్‌నర్‌గా, హోస్ట్ వేదిక హైదరాబాదు గోల్ఫ్ అసోసియేషన్‌గా, బాలెంటైన్స్ అధికారిక భాగస్వామిగా ఉన్నాయన్నారు. ఈ ఈవెంట్‌కు 2015 నుంచి తెలంగాణ ప్రభుత్వ మద్దతు ఉందన్నారు. ఈ ఈవెంట్‌లో టాటా స్టీల్ పీజీటీఐ ర్యాంకింగ్ లీడర్ వీర్ అహ్లావత్, మను గండాస్, ఉదయన్ మానే, శౌర్య బిను, కరణ్ ప్రతాప్ సింగ్ తదితర భారతీయ ఆటగాళ్ళు పోటీలో ఉన్నారు. అంతర్జాతీయ ఆటగాళ్ళు చెక్ రిపబ్లిక్‌కు చెందిన స్టెపాన్ డానెక్, బంగ్లాదేశీయులు జమాల్ హొస్సేన్, బాదల్ హొస్సేన్, ఎండీ అక్బర్ హొస్సేన్, శ్రీలంకకు చెందిన ఎన్ తంగరాజా, కే ప్రబాగరన్, అండోరాకు చెందిన కెవిన్ ఎస్టీవ్ రిగైల్, నేపాల్‌కు చెందిన సుబాష్ తమంగ్, కెనడాకు చెందిన సుఖరాజ్ సింగ్ గిల్, దక్షిణ కొరియాకు చెందిన కెఇమ్ ఇన్, , జపాన్‌కు చెందిన మకోటో ఇవాసాకి, అమెరికన్ డొమినిక్ పిక్సిరిల్లో తదితరులు ఉన్నారన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెషనల్స్ మొహమ్మద్ అజర్, హార్దిక్ ఎస్ చావ్డాతో పాటు ఔత్సాహికులు సంకీర్త్ నిడదవోలు, విలోక్ గద్వాల్, అదిత్ అహ్లువాలియా ఉన్నారని చెప్పారు.తెలంగాణలో గోల్ఫ్ టూరిజం సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు ఈ టోర్నమెంట్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, హైదరాబాదు గోల్ఫ్ అసోసియేషన్ ప్రోత్సాహంతో 212 ఎకరాల విస్తీర్ణం, 18 హోల్స్, 6017 గజాల, పార్-70 లేఅవుట్‌ను అందిస్తుందన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఒక వారంలో అద్భుతమైన హెచ్జీఏ గోల్ఫ్ కోర్స్‌ను ప్రపంచ స్థాయి గోల్ఫ్ గమ్యస్థానంగా ప్రచారం చేయడంలో ఈ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా భారత్ గోల్ఫ్ ప్రైవేట్ లిమిటెడ్ మానవ్ జైని మాట్లాడుతూ గత దశాబ్దంలో దక్షిణ భారతదేశంలో పీజీటీఐ మార్క్యూ ఈవెంట్‌లలో ఒకటైన తెలంగాణ గోల్కొండ మాస్టర్స్‌కు భాగస్వామి అయినందుకు గర్వంగా ఉందన్నారు. గేమ్‌ను అభివృద్ధి చేయడంలో మా నిబద్ధతను ప్రదర్శించడానికి ఈ అసోసియేషన్ మాకు గొప్ప అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బీవీకే రాజు మాట్లాడుతూ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ టోర్నమెంట్ 10వ ఎడిషన్ ను హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 2015లో ప్రారంభించబడిన, ప్రతిష్టాత్మకమైన టోర్నమెంట్ పీజీటీఐ సర్క్యూట్‌లో ఒక ముఖ్యమైన భాగంగా అభివృద్ధి చెందిందన్నారు. ఇది దేశ, విదేశాల నుంచి అత్యుత్తమ ప్రొఫెషనల్ గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షిస్తుందన్నారు.

# నిత్య అన్నదానం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ తిరుపతి గా రూపు దిద్దుకున్న యాదాద్రి పుణ్య క్షేత్రం లో విశ్వబ్రాహ్మణ నిత్య అన్న దాన సత్రం యాదాద్రి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ నిత్య అన్న దాన సత్రం నిర్మించడానికి 1551గజాల స్థలములో ఐదు అంతస్తులో దాదాపు 100 గదుల భవనం నిర్మాణానికి అతి త్వరలో శంకు స్థాపన కార్యక్రమం జరుగబోతున్నందులకు మీ అందరికి తెలియజేసారు వేములవాడ మదన్ మోహన్.మీరు శాశ్వత రూము దాతలుగా వంశ పారంపర్యంగ ఉండడానికి ట్రస్ట్ ద్వార తీర్మానించందమైనది.రూము దాతలకు సంవత్సరానికి 30 రోజులు ఉచితంగా రూము ఇవ్వబడును. శాశ్వత సభ్యులుగా ఉండడానికి 1,50000/- ఒక లక్ష యాభై వేల రూపాయలు చెల్లిస్తే వారికి సంవత్సరానికి 8 రోజులు ఉచితంగా రూము ఇవ్వబడును.మనము నిర్మించబోయే అన్న దాన సత్రం లో సింగిల్ రూమ్స్, సూట్ రూమ్స్, డబుల్ బెడ్ రూమ్స్ మరియు బోంకెట్ హాల్ వగైరా అన్న దాన సత్రం డైనింగ్ అన్నివసతులతో ఉచిత భోజన వసతులతో మన విశ్వబ్రాహ్మణులకు యాదాద్రి పుణ్యక్షేత్రం లో ఈ సత్రం అందరి సహాయ సహకారాలతో నిర్మించుకునేందుకు ట్రస్ట్ తీర్మానించందమైనది. దాతలు ముందుకు రావాలని వేములవాడ కోరారు వేములవాడ మదన్ మోహన్ ఆచార్య ట్రస్ట్ చైర్మన్ విశ్వబ్రాహ్మణ నిత్య అన్న దాన సత్రం యాదాద్రి ట్రస్ట్ యాదగిరి గుట్ట యాదాద్రి భువనగిరి జిల్లా ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు 7569093025 వివరాలకు సంప్రదించాలని తెలిపారు.

# ఎపిలో ప్రొఫెసర్‌పై దాడి చేసిన శాసనసభ్యులపై చర్యలు తీసుకోవాలి : దళిత బహుజన పార్టీ



హైదరాబాద్/మేజర్ న్యూస్ :డా. బిఆర్అంబేద్కర్ ను అవమానించిన టీడీపీ మ్మెల్యే. దాడిచేసిన జెనసేన మ్మెల్యే పంతం నానాజీలు చేసిన దాడి ఘటనల పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని దళిత బహుజన పార్టీ. జాతీయ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం నగరం లో నిర్వహించిన మీడియా సమావేశం లో కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ.చట్ట సభ ల రూపశిల్పి .బాబాసాహెబ్ డాక్టర్. అంబేద్కర్ పట్ల ఉదేశ్యం పూర్వకంగా అవమానం చేసిన రఘురామ కృష్ణ రాజు. జెనసేన మ్మెల్యే పంతం నానాజీ లను ఆయా పార్టీలు, ప్రభుత్వం తగిన చర్యలు సీఎం. చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.దళితులు ప్రతి ఘటన కు సిద్ధం కావాలని.అంబెడ్కర్ ను అవమాన పర్చిన వీరికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు.ఉండి నియోజకవర్గం లోని ఏలూరు పాడు గ్రామం లో దళిత వాడ పై పోలీలు, రెడ్లు నిత్యం దాడులు చేయడం అత్యంత దారుణం అన్నారు. రాష్ట్ర%శీ% లో వంద రోజుల చంద్రబాబు. బీజేపీ పాలన లో శాంతి భద్రతలు లేవని దళితులకు రక్షణ లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ ఇద్దరూ మ్మెల్యే ల పైన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసికోకపోతే బాబు. పవన్ ల పైన దళిత జాతి నిరసన. ఆందోళన. తిరుగుబాటు చేస్తామని కృష్ణ స్వరూప్ ప్రకటించారు.బాధ్యత గల ప్రజా ప్రతినిధులు గా ఉండి రౌడీ లు చెలరేగిపోవడం దారుణం అన్నారు. రాష్ట్ర%శీ%లో దళితుల పైన దాడిచేసిన వారిపైన ప్రతి దాడులకు సిద్ధం కాకపోతేతమకు భవిషత్తు లేదన్నారు. ఇక ఎంత మాత్రం సహించలేమన్నారు. సమావేశం లో దళిత బహుజన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ఉప్పాడ రామచంద్రరెడ్డి. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్. %+ఖ% బాబు. పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రాచూరి. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ మంగళవారం నూతన పి సిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లిన ముద్దగౌని మహేష్‌కుమార్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వెంకటక్రిష్ణ, నగేష్‌గౌడ్, కృష్ణగౌడ్, మనీష్‌గౌడ్, మీర్‌పేట్ కార్పోరేటర్ నవీన్‌గౌడ్, మాజీ ఎంపిటిసి ఎరుకల రవి, సిలమర్తి శేఖర్, పారంద స్వామి, ప్రశాంత్, జాల శివయాదవ్, జాజుల కిషోర్, రవిచందర్, మండల శ్రీధర్, చరణ్‌రెడ్డి, పాశం శ్రీకాంత్, శంకర్, నరసింహగౌడ్, కోటిరెడ్డి, జంగయ్య, సామ సాయి తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## బీఆర్ఎస్ నాయకులు రవీందర్ యాదవ్



చందానర్, మేజర్ న్యూస్ : తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశానికి హాజరై విజయవంతం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు విద్యార్థి నాయకులకు బి ఆర్ ఎస్ అభిమానులకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారని అతి తొందరలో వచ్చే ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకి సముచిత స్థానం ఇస్తామని ఏలాంటి ఇబ్బందులు ఎదురైన ...పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పైన పోరాటం చేయాలని కేటీఆర్ సూచించారని రవీందర్ యాదవ్ అన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..ఈసీఐఎల్ సూర్య హాస్పిటల్ లో అనార్యోగంతో భాదపడుతున్న లక్ష్మిని మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్బంగా లక్ష్మికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు ,నాయకులు పబ్బల శ్రీను తదితరులు పాల్గోన్నారు.

## మునిసిపల్ కార్యాలయంలో
# హెల్త్ క్యాంప్ ప్రారంభించిన మునిసిపల్ చైర్మన్





దేవరకొండ, మేజర్‌న్యూస్ : మంగళవారం మునిసిపల్ కార్యాలయంలో హెల్త్ క్యాంపు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ కమిషనర్ భాస్కర్ రెడ్డి వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని మునిసిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ కమిషనర్ భాస్కర్ రెడ్డి సూచించారు. మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని బిపి, షుగర్, హిమాగ్లోబిన్, రక్తపరీక్షలు, చేసి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ, శంకర్, ఆలియా అంజాం, శానిటర్ ఇన్స్‌పెక్టర్ శంకర్, సక్రు నాయక్, లింగయ్య, భవాని, కవితా తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ మంచినీటి శిక్షణ శిబిరం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల కార్యాలయంలో మంగళవారం గ్రామ మంచినీటి సేవకులకు నాలుగు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మొదటిరోజు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాజీస్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ఒక్క గ్రామ మంచినీటి సహాయకులు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని దీనిపై అవగాహన కల్పించుకొని పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్(ఇంట్రా) కార్యనిర్వాహక ఇంజనీర్ కరుణాకరన్, మిషన్ భగీరథ(గ్రిడ్)కార్యనిర్వాహక ఇంజనీర్ లక్ష్మీనారాయణ,సబ్ డివిజన్ ఉపకార్యనిర్వాహన అధికారి పి దీన్ దయాల్ రావు, డివిజనల్ పంచాయతీ అధికారి ప్రతాప్ నాయక్, ఆ యొక్క కార్యనిర్వాహన అధికారి వి విశాల్ రెడ్డి పాల్గొన్నారు.మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ నీటి సహాయకులకు రామ నర్సయ్య, సిహెచ్ ఎల్లయ్య శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.ఈ నాలుగు రోజు శిక్షణలో భాగంగా మొదటిరోజు చేతిపంపు,రెండవ రోజు ప్లంబింగ్, మూడవరోజు మోటార్ రిపేరింగ్, నాల్గవరోజు నీటి నాణ్యత పరిరక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# మోడల్ స్కూల్‌లో బోధించుటకు దరఖాస్తుల ఆహ్వానం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని వల్లాల మోడల్ స్కూల్‌లో కెమిస్ట్రీ పోస్టుకు గంటల ప్రాతిపదికన హెచ్‌బిటి ఆంగ్ల మాధ్యమంలో పనిచేయుటకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధించిన సబ్జెక్టులలో పి.జీ., బీఈడీ పూర్తి చేసి అర్హత ఉండాలన్నారు. శనివారం డెమో, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## రాష్ట్రంలో మిర్యాలగూడ మున్సిపాలిటీని
# మొదటి స్థానంలో ఉంచడమే నా లక్ష్యం
## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : సమావేశంలో పాల్గొన్న సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది నాయకుల కోసం కాకుండా ప్రజల కోసం పని చేయండి. మున్సిపాలిటీ సిబ్బంది సమస్యలను మీ పరిష్కరిస్తాం. మంగళవారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుదాం దానికి మీ అందరి సహకారం చాలా అవసరం కావున మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతీ సిబ్బంది విభాగాల వారీగా తమ సమస్యలను తెలియజేయండి మీ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు సబ్ కలెక్టర్ విచ్చేసారని అన్నారు. అలాగే మున్సిపాలిటీలో గతంలో జరిగిన తప్పిదాలను మరల పునరావృతం కాకుండా చాలా పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. అలాగే మున్సిపల్ సిబ్బంది అందరూ నాయకుల కోసం కాకుండా ప్రజల కోసం పని చేయండి. గాంధీ జయంతి రోజు స్వేచ్ఛ భారత్ మున్సిపల్ ఉద్యోగ్యం అనేది ఒక గొప్ప సామాజిక బాధ్యత కావున అలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మీ సమస్యలు మేము సహకరిస్తాము ప్రజలకు మీరు సహకరించండి అని అన్నారు. అలాగే అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మీ అందరి సహకారం అందించాలని అలాగే రానున్న తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ ఉత్సవాలలో కూడా ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ సిబ్బంది పని చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది విభాగాల వారీగా తమ సమస్యలను తెలియజేయండి జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకు మున్సిపల్ సిబ్బంది తెలియజేసిన ప్రతిఒక్క సమస్యను మేము పరిగణనలోకి తీసుకున్నాము. అతి త్వరలోనే మున్సిపల్ కమిషనర్‌ని సంప్రదించి మీ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అలాగే మనం అందరం కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కొరకు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ పాల్గొన్నారు.



# బాలికల పాఠశాలలో వసతుల లేమి పై స్పందించిన ఎమ్మెల్యే



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాలలో బాత్రూమ్‌లు లేక విద్యార్థినులు పడుతున్న ఇబ్బందులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరమ్మ మంగళవారం మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పారా సీత నివాసానికి వచ్చిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అమ్మ దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాలలో 150 మంది విద్యార్థిని విద్యార్థునిలు ఉన్నారని, పాఠశాల భవనం పైన ట్టేర్ కేసు లేక కురిసిన వర్షం నీళ్లు మెట్ల పైనుంచి కిందికి వస్తున్నాయని అవి పాకురు పట్టి పిల్లలు మెట్లు ఎక్కేటప్పుడు జారిపడి తలలకు దెబ్బలు తలుగుతున్నాయని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పద్మమ్మ పంచాయతీ ఏఈ రాముని పిలిచి ఎస్టిమేట్ వేసి వెంటనే ఫైల్ ఇస్తే నిధులు కేటాయిస్తానని, వెంటనే పనులు పూర్తి పనులు పూర్తి చేసి విద్యార్థులు ఇబ్బందులు తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, తోట శ్రీనివాస్, సన్నీరు మురళి, సైదా నాయక్, పాలూరి సత్యనారాయణ, ఎడవెల్లి బాల్ రెడ్డి, వెంకట్రావు, మోతే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంతోష్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలు, షీ టీమ్స్ పై
# కిట్స్ విద్యార్థినులకు అవగాహన

కోదాడ, మేజర్‌న్యూస్ : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కోదాడ డి.ఎస్.పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ రాముల ఆధ్వర్యంలో పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రాము మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దుఅని, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు, ఓపిటి వివరాలు ఇతరులకు తెలపవద్దు అని సూచించారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దుఅని, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దని అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. షీ టీమ్స్ మహిళ ఎస్ఐ నీలిమ మాట్లాడుతూ మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని, ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలనిసూచించారు. అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మెలుకువలు నేర్చు కోవాలన్నారు. ఎవరైనా మీ ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీ టీం నెంబర్ 8712686056కు సమాచార తెలియజేయవచ్చు అన్నారు. టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు. అనంతరం పోలీసు కళబృందం వారు సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, డైరెక్టర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ గాంధీ, కోదాడ షీ టీం ఏఎస్ఐ కృష్ణమూర్తి, సిబ్బంది, మహిళ సాధికారిత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హేమలత,భరోసా సెంటర్ మౌనిక, శృతి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, నాగర్జున, కళాశాల అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

